# 32-A

## సంగ్రహణాత్మక మదింపు - 1 (2017 - 18)

## ప్రథమ భాష - తెలుగు

## పేపర్ - 2

## పార్టు - ఎ & బి

తరగతి: 10 (గరిష్ఠ మార్కులు: 40) సమయం: 2.45 గం॥

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నపత్రంలో (పార్ట్ ఎ , బి) రెండు విభాగాలుంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ - ఎ తో పాటు పార్ట్ - బి పేపరు కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్నపత్రము (పార్ట్ ఎ & బి) చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 2.30ని సమయం ఉంటుంది.
4. పార్ట్-ఎ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. పార్ట్-బి లో ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్నపత్రంలోనే రాయాలి.
5. పార్టు - ఎ లో రెండు సెక్షన్లు ఉంటాయి.
6. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
7. సమాధానాలు స్పష్టంగా రాయాలి.

మార్కులు : 30 పార్ట్ - ఎ

అవగాహన ప్రతిస్పందన 12 మార్కులు

1. ఈ కింది వాక్యాలను సంఘటన క్రమంలోకి మార్చండి. 4X1=4 మా ॥

అ) ఆ మహాత్మురాలిని రాముడు చూశాడు.

ఆ) అహల్యా, గౌతములు రాముణ్ణి యథావిధిగా గౌరవించారు.

ఇ) చుట్టూ బూడిద ఆవరించిఉండి కఠోరదీక్షలో ఉంది అహల్య

ఈ) రాముడి దర్శనంతో ఆమెకు శాప విముక్తి కలిగింది

ఈ కింది అపరిచిత పద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4X1=4 మా ॥

తన కోపమె తన శత్రువు<br>
తన శాంతమె తనకు రక్ష, దయ చుట్టంబౌ<br>
తన సంతోషమే స్వర్గము<br>
తనదుఃఖమె నరకమండ్రు తథ్యము సుమతీ

ప్రశ్నలు:

2. మనిషికి శత్రువు ఏది?

3. సంతోషము అనే పదానికి విచారము వ్యతిరేక పదం కదా! అలాగే పై పద్యంలో ఒక వ్యతిరేక పదాల జంట ఉన్నది వెదికి రాయండి.

4. ఏది మనిషిని అనునిత్యం కాపాడుతుంది?

5. పై పద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

**ఈ కింది అపరిచిత గద్యాన్ని చదివి ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు రాయండి 4X½=2 మా ॥**

రచన ప్రజల భాషలో ఉండటం చాలా అవసరం. గురజాడ కన్యాశుల్కం సమాజంలో గొప్ప మార్పునకు దోహదపడిందంటే కారణం అదే. ప్రజల భాషలో సాగే ఈ రచనని సామాన్యులు చదివారు. అర్థంచేసుకున్నారు. నాటకాలుగా వేసి ప్రదర్శనలు ఇచ్చారు. ప్రజల భాషకి ఉండే శక్తి అలాంటిది. నేడు ఆంగ్ల భాష ఉద్యోగాలకి, ఉపాధికి పనికొస్తుందని దాని ప్రాధాన్యత పెరిగింది. ఎక్కువ మందితో మాట్లాడటానికి అదొక మాధ్యమంగా ఉపయోగపడుతుంది. విశ్వకవి ఠాగోర్ చెప్పినట్లు అన్ని భాషలకి సంబంధించిన గాలుల్ని ఆహ్వానించేలా మనం కిటికీలను తెరుద్దాం! కానీ ఆగాలి ఉధృతికి మనం కొట్టుకుపోకుండా మనల్ని మనం కాపాడుకుందాం అన్నారు. మన మాటల్లో, వ్యవహారికంలో, చదువులో అమ్మ భాషను గురించి ఆలోచించినప్పుడే అమ్మ భాషను కాపాడుకోగలం.

ప్రశ్నలు:

6. కన్యాశుల్కం నాటకం సమాజంలో గొప్ప మార్పుకు దోహదపడటానికి కారణం ఏమిటి?

7. రచనలు ప్రజల భాషలో ఉండటం వలన ఉపయోగం ఏమిటి?

8. అమ్మ భాషను మనం కాపాడుకోవాలంటే ఏం చెయ్యాలి?

9. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

**ఈ కింది లేఖను చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4X½=2 మా ॥**

అమరావతి,
12-9-2017.

ప్రియమిత్రుడు ప్రవీణ్‌కు,

నీ మిత్రుడు వినయ్ రాయునది. ఉభయకుశలోపరి. నువ్వు బాగా చదువుతున్నావని ఆశిస్తున్నాను. మా తరగతి వారిని ఈ మధ్యనే రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్‌వారు మా పాఠశాల తరపున విజ్ఞాన యాత్రకు పోలవరం తీసుకువెళ్ళారు. ఉదయం 9.00 గంటలకు బయలుదేరి మేము పట్టిసీమ ఎత్తిపోతల పథకం దగ్గరకు వెళ్ళాము. గోదావరి నుండి వృధాగా

సముద్రంలో కలిసిపోతున్న నీటిని కృష్ణా డెల్టాకు ఆ పథకం ద్వారా మరలించారు. పట్టిసీమలో మోటార్లద్వారా నీరు తోడిపోసే చోట చాలా అద్భుతంగా అనిపించింది. గోదావరి పరవళ్ళు తొక్కుతూ జలపాతంలా అనిపించింది. ఒక్కసారే అంతనీరు చూడగానే మేమంతా కేరింతలు కొట్టాం. ఈ నీరు కృష్ణానదిలో కలవడం నిజంగా చరిత్రలో సువర్ణాధ్యాయం. నదుల సంగమానికి ఇది ప్రారంభ సూచిక అనిపించింది. ఇదేవిధంగా దేశవ్యాప్తంగా నదుల అనుసంధానం చేస్తే మనదేశంలో కరువనేదిఉండదు కదా! మేము మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత పోలవరం ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించాం. 'తెలుగు ప్రజల జీవనాడి' యైన పోలవరం ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మేము సాయంత్రం కాగానే చూసిన దృశ్యాలు నెమరువేసుకుంటూ వెనుదిరిగాం. ఇప్పుడు నేను నీకు లేఖ రాస్తుంటే ఆ దృశ్యాలు మళ్ళీ నా కళ్ళ ముందు కనిపిస్తున్నాయి. నీ మిత్రులకు అభినందనలు. మీ తల్లిదండ్రులకు నమస్కారాలు. నీ లేఖకోసం ఎదురు చూస్తుంటాను.

ఇట్లు,
నీ ప్రియ మిత్రుడు,
కె. వినయ్,
10వ తరగతి,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
అమరావతి.

చిరునామా
పి. ప్రవీణ్ కుమార్,
10వ తరగతి,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
నూతక్కి, గుంటూరు జిల్లా.

ప్రశ్నలు:

10. లేఖారచయిత ఏ ప్రాంతానికి విజ్ఞానయాత్రకు వెళ్ళాడు.
11. 'తిరిగి జ్ఞప్తికి తెచ్చుకోవడం' అనే పదానికి బదులుగా లేఖలో ఉపయోగించిన పదమేది?
12. దేశంలో కరువు పారద్రోలాలంటే ఏం చెయ్యాలి?
13. పై లేఖ ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

## వ్యక్తీకరణ – సృజనాత్మకత — 18 మార్కులు

**ఈ కింది లఘు ప్రశ్నలకు జవాబులు రాయండి.** **2×2=4 మా ॥**

14. 'గురుసేవ విశేష ఫలితాన్నిస్తుంది'. ఈ మాటను సమర్థిస్తూ శ్రీరాముడు విశ్వామిత్రునికి సేవ చేయడం వల్ల ఏ యే ఫలితాలు కలిగాయో వివరించండి.
15. బాలకాండ ఆధారంగా దశరథుని పాత్ర స్వభావం రాయండి.

**ఈ కింది ఉపవాచక వ్యాసరూప ప్రశ్నకు జవాబు రాయండి.** **1×4=4 మా ॥**

16. శ్రీరాముడు విశ్వామిత్రుని యాగాన్ని ఎలా సంరక్షించాడో రాయండి.

(లేదా)

గంగావతరణం గురించి రాయండి.

ఈ కింది సృజనాత్మక వ్యాసరూప ప్రశ్నలకు జవాబులు రాయండి. 2×5=10 మా ॥

17. మీ పాఠశాలలో జరిగిన 'భాషోత్సవం' కార్యక్రమాన్ని వివరిస్తూ మిత్రునికి లేఖ రాయండి.

(లేదా)

మాతృభావన పాఠం ఆధారంగా స్త్రీలపట్ల మనం ఎలా ప్రవర్తించాలో మన బాధ్యతలు ఏమిటో తెలిసేలా ఐదు నినాదాలు రాయండి.

18. 'స్వచ్ఛభారత్' లో అందరూ పాల్గొన మని కోరుతూ ఒక కరపత్రాన్ని రాయండి.

(లేదా)

చూడాకర్ణుడు, వీణాకర్ణుడు మధ్య జరిగిన మాటలను సంభాషణా రూపంలో రాయండి.

వీణాకర్ణుడు: చూడాకర్ణుడా! ఎందుకు నేలమీద కొట్టుచున్నావు.

చూడాకర్ణుడు: ఒక ఎలుక...

Regd.No. | 32-B | Marks:

# సంగ్రహణాత్మక మదింపు - 1 (2017 - 18)

## ప్రథమ భాష - తెలుగు

## పేపర్ - 2

## పార్టు - బి

తరగతి: 10 (గరిష్ఠ మార్కులు: 10)

| విద్యా ప్రమాణాలు | అవగాహన - ప్రతిస్పందన | వ్యక్తీకరణ - సృజనాత్మకత | భాషాంశాలు | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 - 13 | 14 - 18 | 19 - 38 | | |
| కేటాయించిన మార్కులు | 12 | 18 | 10 | 40 | |
| పొందిన మార్కులు | | | | | |

విద్యార్థి పేరు : .................................................. క్రమ సంఖ్య : ..............................

విద్యార్థులకు సూచనలు :

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. (పార్ట్-బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రం నందే రాసి (పార్ట్-ఎ) సమాధాన పత్రమునకు జతచేసి ఇవ్వవలెను.

**భాషాంశాలు : (10 మార్కులు)** **20 × ½ = 10**

19. అచ్చోటు విడిచి యీ నిర్జన వనము చేరితిని (ఆధునిక వచనాన్ని గుర్తించండి) ( )

ఎ) ఆ చోటు విడిచి ఈ నిర్జన వనం చేరాను.

బి) ఆచోటు విడువక ఈ నిర్జన వనం చేరాను.

సి) ఆచోటు విడిచి ఈ నిర్జనవనం చేరలేదు.

డి) అచ్చోట విడవక ఈ నిర్జనవనం చేరాను.

20. నిక్షిప్తంబు చేసి మహాచైత్యము నిర్మించితిరి, (ఆధునిక వచనాన్ని గుర్తించండి) ( )

ఎ) నిక్షిప్తంబు గావించి మహాచైత్యంబు నిర్మించితిరి.

బి) మహాచైత్యంబు నందు నిక్షిప్తంబు కావించి నిర్మించితిరి.

సి) నిక్షిప్తం చేసి మహా చైత్యం నిర్మించారు.

డి) నిక్షిప్తంబు చేయక ముందే మహా చైత్యము నిర్మించినారు.

21. రైతులు కష్టఫలాన్ని తింటున్నారు (కర్మణి వాక్యాన్ని గుర్తించండి) ( )

ఎ) రైతుల వలన కష్టఫలం తినబోతున్నారు.

బి) రైతులచేత కష్టఫలం తినబడుతోంది.

సి) రైతులే కష్టఫలాన్ని తినడంలేదు

డి) రైతుల వలన కష్టఫలం తినబడుతుంది.

22. శాతవాహనులచే అమరావతి ఏలబడింది (కర్తరి వాక్యాన్ని గుర్తించండి) ( )

ఎ) శాతవాహనుల వలన అమరావతి ఏమబడింది.

బి) శాతవాహనులచే అమరావతి ఏలబడలేదు

సి) శాతవాహనులు అమరావతిని ఏలలేదు.

డి) శాతవాహనులు అమరావతిని ఏలారు.

23. 'కుప్పపల్లాన్ని పడ్డది' అని అన్నాడు కోటయ్య (పరోక్ష కథనంలోకి గుర్తించండి) ( )

ఎ) కుప్పపల్లాన్ని పడ్డదననలేదు కోటయ్య

బి) కుప్ప పల్లాన్ని పడ్డదని అన్నాడు కోటయ్య

సి) కుప్ప పల్లానికి పడలేదనన్నాడు కోటయ్య

డి) కుప్ప పల్లానికి పడింది అని కోటయ్య అనలేదు.

24. దేవా నన్ను మన్నింపుమని సోన్ దేవుడు పలికెను (ప్రత్యక్ష కథనంలోకి గుర్తించండి) ( )

ఎ) "దేవా! నన్ను మన్నింపుము" అని సోన్‌దేవుడు పలికెను.

బి) "దేవా! నన్ను మన్నింపుమని" సోన్‌దేవుడు పలికెను.

సి) "దేవా! నిన్ను మన్నిస్తాను" అని సోన్‌దేవుడు పలికెను

డి) "దేవా నన్ను మన్నింపలేవా? అనిసోన్ దేవుడు పలికెను.

25. "మొగ్గలు బుగ్గలు నొక్కుకున్నాయి" (వ్యతిరేకార్థక వాక్యం గుర్తించండి) ( )

ఎ) మొగ్గలు బుగ్గలు నొక్కుకోబోతున్నాయి.

బి) మొగ్గలు బుగ్గలు నొక్కుకోలేదు.

సి) మొగ్గలు బుగ్గలు నొక్కుకుంటాయి.

డి) మొగ్గలు బుగ్గలు నొక్కుకోవు

26. 'ప్రత్యక్ష ఫలం ఆడంబరంకాదు' (వ్యతిరేకార్థక వాక్యం గుర్తించండి) ( )

ఎ) ప్రత్యక్ష ఫలం డంబరం

బి) ప్రత్యక్ష ఫలం అనాడంబరం

సి) ప్రత్యక్ష ఫలం ఆడంబరం

డి) పరోక్ష ఫలం అనాడంబరం

27. రైతులు పడే కష్టాలను వర్షాలు తొలిగిస్తాయి.

రైతులు పడే నష్టాలను వర్షాలు తొలగిస్తాయి. (సంయుక్త వాక్యం గుర్తించండి) ( )

ఎ) రైతులు పడే కష్టాలు, నష్టాలను వర్షాలు తొలగించవు.

బి) రైతులు పడే కష్టాలు, నష్టాలను వర్షాలు తొలగిస్తాయి.

సి) రైతులు పడే కష్టాలు, రైతులు పడే నష్టాలను వర్షాలు తొలగిస్తాయి.

ఎ) రైతుల కష్టాలు, నష్టాలు వర్షాలు తొలగించలేవు.

28. సంశ్లిష్ట వాక్య లక్షణాన్ని గుర్తించండి. ( )
ఎ) ఒక సమాపకక్రియ, అనేక సమాపక క్రియలు గల వాక్యం
బి) సమాన ప్రాధాన్యం గల వాక్యాలు కలది.
సి) సమాన ప్రాధాన్యం లేని వాక్యాలు గలది.
డి) ఒక సమాపక క్రియ, మిగిలినవి అసమాపక క్రియలుగల వాక్యం.

29. 'క్త్వార్థం' అనగా ( )
ఎ) వర్తమానకాల అసమాపక క్రియ
బి) భవిష్యత్‌కాల అసమాపక క్రియ
సి) భూతకాల సమాపక క్రియ
డి) భూతకాల అసమాపక క్రియ

30. 'వర్షాలు కురిసి పంటలు పండాయి' ఈ వాక్యం చేదర్థకంలోకి మార్చండి. ( )
ఎ) వర్షాలు కురిస్తే పంటలు పండుతాయి
బి) వర్షాలు కురిసినా పంటలు పండవు
సి) వర్షాలు వలన పంటలు పండుతాయి
డి) వర్షాలు కురుస్తూ ఉంటే పంటలు పండుతాయి

31. నిషేధార్థక వాక్యాన్ని గుర్తించండి. ( )
ఎ) దయచేసి అల్లరి చేయకండి
బి) అల్లరి ఆపితే మీకు మంచి జరుగుతుంది.
సి) అల్లరి చేయవద్దు.
డి) అల్లరి చేయండి

32. ఈ కింది వాటిలో సరైన సామర్థ్యార్థక వాక్యాన్ని గుర్తించండి. ( )
ఎ) సింధు బాడ్మింటన్ బాగా ఆడగలదు.
బి) సింధు బాడ్మింటన్ బాగా ఆడుతుందో! లేదో!
సి) సింధు బాడ్మింటన్ బాగా ఆడుతుందా?
డి) సింధు బాడ్మింటన్ బాగా ఆడలేదు.

**జాతీయాలను వివరించండి.**

33. అడుగున పడిపోవు

________________________________

________________________________

34. పురిటిలోనే సంధి కొట్టడం

35. భగీరథ ప్రయత్నం

కింది పదాలతో సొంత వాక్యాలను రాయండి

36. విరాజిల్లు:

37. కడుపులు మాడ్చుకొను:

38. విహరించు: